# AIIMS BIBINAGAR REVISES OPD SCHEDULE

## AIIMS BIBINAGAR REVISES OPD SCHEDULE

DC CORRESPONDENT
HYDERABAD, JULY. 22

The All India Institute of Medical Sciences (AIIMS), Bibinagar, revised its Outpatient Department (OPD) registration timings with effect from August 1, 2026, aligning its outpatient services with the working hours followed across other AIIMS institutions.

Under the revised schedule, OPD registration will open from Monday to Friday between 8 am and 12 pm, while registrations will be accepted on Saturdays from 8 am to 10.30 am.

Hospital authorities said that the changes have been aimed at improving patient flow and enhancing the efficiency of outpatient services.

The institute also announced department-wise OPD schedules, where the Burns and Plastic Surgery department will function on Monday, Tuesday, Thursday and Friday.

Cardiology, Neph-rology and Neurology clinics will be available on Monday, Wednesday and Friday.

The Urology dep-artment will offer OPD services on Monday, Tuesday, Thursday, Friday and Saturday.

All other departments will continue to provide OPD services from Monday to Saturday. AIIMS Bibinagar advised patients and attendants to take note of the revised registration timings while planning their hospital visits.

- **Hospital authorities said that the changes have been aimed at improving patient flow and enhancing the efficiency of outpatient services.**

సాక్షి

# ఎయిమ్స్‌లో ఓపీడి రిజిస్ట్రేషన్ వేళల మార్పు

భువనగిరి(బీబీనగర్) : బీబీనగర్ ఎయిమ్స్‌లో ఓపీడీ విభాగంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వేళలను మార్పు చేసినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మార్పులు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు శనివారం ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ఓపీడీ విభాగంలో కాలిన గాయాలకు ట్రీట్‌మెంట్ మరియు ప్లాస్టిక్ సర్జరీలు సోమవారం, మంగళవారం, గురువారం, శుక్రవారం చేస్తామని, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ సేవలు సోమవారం, బుధవారం, శుక్రవారం, యూరాలజీ సేవలు సోమవారం, మంగళవారం, గురువారం, శుక్రవారం, శనివారం, ఇతర విభాగాలు సోమవారం నుంచి శనివారం వరకు అందించనున్నట్లు తెలిపారు. రోగులు ఈ మార్పులను గమనించి రావాలని కోరారు.

23/07/2026 | Yadadri District | Page : 8
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ

# ఎయిమ్స్ వోపీడీ రిజిస్ట్రేషన్ వేళల్లో మార్పు

బీబీనగర్, జూలై 22 : బీబీనగర్ ఎయిమ్స్‌లో ఓపీడీ సేవల రిజిస్ట్రేషన్ వేళలను సవరించినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1 నుంచి ఈ వేళలు అమలులోకి రానున్నాయని, ఇతర రాష్ట్రాల్లోని ఎయిమ్స్ పని వేళలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త షెడ్యూల్ ప్రకారం సోమవారం నుంచి శుక్రవారం వరకు ఓపీడీ రిజిస్ట్రేషన్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, శనివారం ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు మాత్రమే ఉంటుందన్నారు. విభాగాల వారీగా కూడా ఓపీడీ సేవల రోజులను నిర్ణయించామన్నారు. బర్న్స్ (కాలిన గాయాలు) అండ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగం సోమ, మంగళ, గురు, శుక్రవారాల్లో, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ విభాగాలు సోమ, బుధ, శుక్రవారాల్లో, యూరాలజీ విభాగం సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో సేవలు అందిస్తాయన్నారు. మిగతా అన్ని విభాగాలు సోమవారం నుంచి శనివారం వరకు పనిచేస్తాయని తెలిపారు.

23/07/2026 | Yadadri | Page : 2
Source : https://epaper.ntnews.com/

ఈనాడు
epaper.eenadu.net

# ఎయిమ్స్ ఓపీడీ రిజిస్ట్రేషన్ సమయాల్లో మార్పు

బీబీనగర్, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు బీబీనగర్ ఎయిమ్స్‌లో ఓపీడీ రిజిస్ట్రేషన్ సమయాల్లో సవరణలు చేపట్టినట్లు ఎయిమ్స్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని పేర్కొన్నారు. ఇకపై సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, శనివారం ఉదయం 8 గంటల నుంచి 10:30 గంటల వరకు మాత్రమే ఓపీడీ రిజిస్ట్రేషన్ ఉంటుందన్నారు. ప్రత్యేక విభాగాలకు నిర్దిష్ట ఓపీడీ రోజులను ప్రకటించారు. రోగులు ఆస్పత్రికి వచ్చే ముందు సంబంధిత విభాగం ఓపీడీ రోజు, రిజిస్ట్రేషన్ సమయాలను తప్పనిసరిగా పరిశీలించి రావాలని సూచించారు.

## రోజుల వారీగా వివరాలు

**బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ:** సోమ, మంగళ, గురు, శుక్ర

**కార్డియోలజీ:** సోమ, బుధ, శుక్ర

**నెఫ్రాలజీ:** సోమ, బుధ, శుక్ర

**న్యూరాలజీ:** సోమ, బుధ, శుక్ర

**యూరాలజీ:** సోమ, మంగళ, గురు, శుక్ర, శని

మిగిలిన అన్ని విభాగాలు సోమవారం నుంచి శనివారం వరకు..

## సమాజం

భువనగిరి, న్యూస్‌టుడే: సాధించడం మాత్రమే కాకు దపడే సోషల్ చేంజ్ ఏజె

Date : 23/07/2026 EditionName : TELANGANA ( YADADRI BHUVANAGIRI ) PageNo : 01